# ఏ తీగె మీటినా ప్రేమ నాదమే!

—మన్నెం శారద

ప్రేమ।

ఈ పేరు వినగానే అప్పుడే యౌవనంలో అడుగుపెట్టిన కొన్ని ముఖాల్లో వింత కాంతి।

అందులోపడి ఒడ్డుచేరని కొందరి భగ్న ప్రేమికుల ముఖాల్లో నైరాశ్యం।

కాస్త వయసుమళ్ళి ఓపికుడిగిన కొందరి ముఖాల్లో విరాసక్తి।

అసలు హృదయమేలేని-స్పందన తెలియని కొన్ని ముఖాల్లో వెటకారం।

ప్రేమ ప్రతిహృదయంలోనూ వుంటుంది।

ప్రేమ।

ఎంత ఉదాత్తమైన భావన।

ఈ ప్రేమేకదూ షాజహాన్‌చేత తాజ్ మహల్ కట్టించింది।

ఈ ప్రేమేకదూ శరత్ చేతుల్లో వెలసిన దేవదాసుని మనహృదయాల్లో కలకాలం నిలప గల్గింది।

కాని.... ప్రేమించేనని చెప్పుకోవటానికి చాలమంది సిగ్గుపడతారు।

భయపడతారు।

కాని.... నేనుపడను।

నేను పుట్టడమే మా అమ్మని ప్రేమించేను।

తర్వాత వూహ తెలిసేక మా ఇంట్లో నాతో పాటూ పెరుగుతున్న కుక్కపిల్లని ప్రేమించేను।

నాతోపాటూ మా అమ్మ ప్రేమని పంచుకుంటూన్న అక్కచెల్లెళ్ళని ప్రేమించేను।

నా చుట్టూ పరిసరాళ్ళ ప్రేమించేను।

కాని.... మా అమ్మ తన హృదయాన్ని నాకన్నా ముందుపుట్టిన అక్కయ్యకి నా తర్వాత పుట్టి ఎప్పుడూ అగ్నికంగా అనారోగ్యంగా వుండే చెల్లెలకి పంచేసింది.

అయినా వెర్రిదానిలా మా అమ్మ ప్రేమ కోసం అర్రులుచాచి వెంటబడి తిరిగేదాన్ని।

మిగతా వాళ్ళమీద కాస్త నల్లగా-బుద్ధిలో కాస్త అల్లరిగావుండే నేనంటేఆవిడ ఎక్కడలేని విసుగూ చూపించేది। కసరికొట్టేంది।

ఫలితం। నిరాశ।

తల్లి ప్రేమలోకూడ తేడాలుంటాయా?

ఆవిడప్రేమ నాకు అందలేదు।

మా యిద్దరిమధ్యా మానసికమైన దూరం।

అఖాతం।

నా చిన్ని హృదయానికి గాయమైందని—అది పెద్దదవుతూందని గ్రహించటానికి ఆమెన్నడూ ప్రయత్నించలేదు।

ఈ నిరాశని చంపుకుంటూ నాతో తిరిగే కుక్కపిల్లతో కాలక్షేపం చేసేదాన్ని।

అదికూడ ఓనాడు నన్ను దగాచేసి పరారయింది।

నాకు ఎక్కడలేని బెంగ।

**దాని మొహం! ఏదో కాగితాలు నింపుతుంది! ప్రస్తుతం మార్కెట్టులో దాని కవిత్వానికి డిమాండ్ వుందిలే! ప్రేమా-కాకరకాయ అంటేకాని పడదది! ఎంతయినా పబ్లిషర్ నికదా! కొస్త పైసలు చేసుకుందామని.... అంతా బిజినెస్ డార్లింగ్.... ఆ అమ్మాయి పకపకా నవ్వుతోంది.**

అమ్మపెట్టిన కోడికూర సహించలేదని వేరే గిన్నెలోకితీసి దొంగచాటుగా దానికే పెట్టే దాన్నే। నా వాటా బిస్కట్లు దానికే అందించే దాన్నే।

ఎందుకిలా చేసింది?

కుక్కముండ। మాటలు నేర్వని మనసు లేని ఓ జంతువు।

దానికివన్నీ గుర్తుంటాయా?

అన్నీ తెలిసిన మనషులకన్నా అదెలా ఎక్కువవుతుంది?

విశ్వాసం దానిజాతి లక్షణం। అదికూడ నదులుకుందా? అంటే....? అది మరో మగ కుక్కతో నేస్తంకట్టి ఊరిచివర తిరుగుతున్న దని మా పనికుర్రాడు రావుడు చెప్పినప్పుడు నాకు కొంచెం బాధకల్గినా-నోరులేని జంతువు ప్రేమలోపడి విశ్వాసాన్ని వదలుకొందని తెలిసి-దాని తెగింపుకి దాని ప్రేమ హృదయానికి జోహారులర్పించేను।

ఇప్పుడు నేనెవర్ని ప్రేమించాలి।

నేను ప్రేమించకుండా బ్రతకలేను।

అందుకే తిరిగి నేను మా అక్కయ్యని-చెల్లెళ్ళని ప్రేమించేను।

మా అమ్మ విపరీతంగా ప్రేమించే వాళ్ళనైనా ప్రేమించి ఆమె అనురాగాన్ని పొందాలని ఆశ।

కాని.... ప్రేమ పొందటానికి బదులు నేను వాళ్ళకి చులకనయ్యేను।

వాళ్ళచుటూ ప్రేమగా తిరిగేనన్ను వాళ్లు హేళనచేసి నవ్వేవారు.

పైపై మెరుగులకిప్రాధాన్యతయిచ్చే వాళ్ళకి నా హృదయం అర్థంకాలేదు।

నిజానికి నేను అనాకారినికాను।

వాళ్ళమీద వంటిరంగు తక్కువ।

శరీర పోషణమీద-శ్రద్ధ తక్కువ।

కొన్నాళ్లు నిర్లిప్తత।

నైరాశ్యం।


ఇంటిచుట్టూవున్న పూదోట-సూర్కులు దగ్గరున్న ఏరూ, ఆ ప్రక్కనేవున్న మల్లెతోట నన్ను మూగగా పలకరించేవి।

వాటిలో ఎన్నోభాషలు। ఎన్నోమాటలు।

ప్రతి ఋతువులో ప్రకృతిలో వస్తూన్న మార్పులు గమనించి వాటిఅందాన్ని తిలకించి కాగితాలు నింపుతుండే దాన్ని।

అవన్నీ పదిలంగా నా అలమరలో దాచుకునేదాన్ని।

ప్రతి వుదయం పరిమళం చిందేపూలని రాల్చి పరిసరాల్ని ప్రభావితంచేసే పున్నాగచెట్టు త్యాగం గురించి చెబుతున్నట్లనిపించేది।



మబ్బు పట్టినపుడు ఆడే నెమళ్ళను-వసంతం వచ్చినప్పుడు కూసే కోయిలల్ని గమనించే దాన్ని!

మనసు పులకించి ఆడేది!

నేనుకూడ తన్మయత్వంతో పాడేదాన్ని! చిన్నచిన్న అడుగులేసి ఆడేదాన్ని!

అది పల్లెటూరు!

నా భావుకత-రస హృదయం తోటివారి కర్థమయ్యేదికాదు!

నవ్వేవాళ్లు!

వాళ్ళకేం తెలుసు! ప్రతికళ హృదయం స్పందించి పుట్టినవేనని!

మనిషి తన ఆనందాన్ని మనసులో దాచుకోలేక బయటకి బహిర్గతంచేసే చర్యలే 'గానం-నాట్యం' అని!

కాస్త వయసొచ్చింది—

నాలోకూడ వింత అందాలు!

బొద్దుగావుండే నా ఒళ్లు నాజూకుగా మారింది.

చర్మం కాంతిపుంజాలుతుంది!

కళ్లు నక్షత్రాల్లా మెరుస్తున్నాయి!

విన్నా-మున్నాలేని 'అందమేదో' వి[illegible] ఒళ్ళు విరుచుకుంది!

ఎన్నో చూపులు నా వైపు!

అందులో ఎన్నెన్నో అర్థాలు!

కాని-నా లోకంవేరు !

ప్రకృతి పరిశీలన-వాటితో స్నేహం నా ప్రాణం !

హృదయం పరవశించగా-కాగితంపై పరుగులుతీసే కవిత్వం నా నెచ్చెలి !

శాస్త్ర రసజ్ఞత తెలిసిన స్నేహితుల సలహాపై నా గేయాల్ని రహస్యంగా పత్రికలకు పంపుతుండేదాన్ని !

కొన్ని తిరిగొచ్చేవి! మరికొన్ని ఏమయ్యేయో తెలియదు !

ఏం రాశానో మరి !

నా అపరిపక్వతా భావాలు గొప్పగొప్ప పండితుల హృదయాల్ని కదిలించొద్దూ !

అయినా వ్రాయకుండా వుండలేకపోయేదాన్ని !

మొదటిసారిగా 'నా నెచ్చెలులు' అన్న గేయం కాలేజీ ఏనివర్శరీలో స్టేజీమీద చదివినప్పుడు ఆ ఫంక్షన్‌కి ముఖ్య అతిథిగా వచ్చిన ఓ గొప్ప పండితుడి మన్నన ఎంతగానో పొందింది !

అంతే !

కుటుంబ జనం నన్ను చూడటం మొదలుపెట్టేరు !

ఇప్పుడు నేనో గొప్ప కవయిత్రిని !

నా కలంనుండి జాలువారే మాటలు తేనెలూటలన్నారు !

నా పలుకులు రసగుళికలన్నారు !

ఇప్పుడు నేను గేయంరాస్తే తిరిగివచ్చే ప్రశ్నే లేదు !

ఉగాదికి నేను వసంతంమీద రాసే గేయాల కోసం పత్రికలనుండి అనేక వుత్తరాలొస్తాయి !

ఎంత పోటీ !

ఎంత గుర్తింపు !

మా అమ్మ-అక్కచెల్లెళ్ళ చూపుల్లో ఆరాధనా భావం !

కాని యిప్పుడు వాళ్ళ ప్రేమని అందుకునే హృదయం నాకులేదు !

ఎర్రగా కందిపోయిన చిగురాకులపై వుషస్సులో నాట్యంచేసే పగడాల్లాంటి మంచు బిందువుల్ని-ఉభయ సంధ్యలలో ఎర్రబారే ఏరుని-వెన్నెలలో పరచుకున్న చెట్లనీడలను-వేసవి పాయింత్రాల్లో ఆహ్లాదాన్ని తరచి తరచి చూసేదాన్ని ! అలా నా జీవితంలో ఎంతో భాగం ప్రకృతి పరిశీలనకే అర్పితంచేసేదాన్ని!

సరిగ్గా ఆ సమయంలో....

కుమార్‌తో నాకు పరిచయమయ్యింది.

కుమార్ పూర్తి పేరు రవికుమార్ ! అతనో పబ్లిషర్ !

అతను పత్రికలలో నా గేయాలుచూసి మెచ్చుకుని నన్ను చూడవచ్చేడు !

ఇంతవరకూ మనుష్య ప్రపంచంతో సంబంధంలేని నేను కుమార్‌తో మాట్లాడటానికి తడబడ్డాను ! భయపడ్డాను !

కుమార్ మాటలు నాబెదురునుపోగొట్టేయి!

కోయిలపాటకన్నా-తేనెల వూటకన్నా మధురంగా మాట్లాడగల్గటం కుమార్‌కి తెలుసు!

అతను నా కవిత్వాన్ని-నా రచనా వ్యాసంగాన్ని ఎంతో చక్కగా మెచ్చుకున్నాడు-ఎంతో సున్నితంగా విమర్శించి తప్పొప్పులు తెలియజేసేడు !

ఈ నాటికి... నా వూహాలోకంలోకి మరో మనిషి !

నాలాగే ప్రకృతి అంటే ప్రాణంపెట్టి-కవిత్వమంటే మనసిచ్చే మరో మనిషి !



**చూడు**

మూర్ఖారావు, మూర్ఖశిఖామణితో ఇలా అన్నాడు

"ఒరేయ్ సూర్యోదయం అయిందో లేదో ఈ లాంతరు తీసికెళ్ళి చూడు...."

-ఎమ్.ఎస్. అబ్రార్ (నర్సాపురం)

అనుకోకుండా మా స్నేహం అల్లుకుపోయింది !

అది మొగ్గలు తొడిగి పువ్వులు పూస్తున్నది!

ఆ పువ్వుల తాలూకు సౌరభంలో-వాటి జల్లులో మేం తడిసిపోతున్నాం ?

నేను యింకా గొప్పగా వ్రాయగల్గుతూన్నాను.

"ప్రేమ గురించి ఎంతబాగా రాస్తున్నారు ? మీ రెవర్నయినా ప్రేమించేరా ? ప్రేమిస్తున్నారా ?" కుమార్ అడిగిన ప్రశ్నకి సమాధానం ఎలా చెప్పగలను ?

సిగ్గుతో నా కళ్ళు నేలచూపులుచూసేయి.

"ఆ అదృష్టవంతుణ్ణి నేను కాదు కదా !" అని కుమార్ అడిగినప్పుడు వుక్కిరిబిక్కిరయి తలవంచుకున్నాను.

ఆ తర్వాత యింకెన్ని ప్రేమగీతాలు !

నా హృదయంలో వుప్పొంగుతున్న భావాలన్నిటినీ భాషలోపొదిగి అతనికి అంకితం చేసేను !

ఇలా ఎన్నెన్నో ప్రేమగీతాలు !

నాకు మూలమూలలనుండి ఎన్నెన్నో ప్రశంసలు !

ఎక్కడనుండో నాకు సన్మానంచేస్తానని పిలుపు వచ్చింది !

నేను వద్దన్నాను.

కుమార్‌కి చెప్పేను.

ఆరాధనగా నా కళ్ళలోకిచూసేడు !


నాకు సన్మానం జరుగుతుండగా చూసే భాగ్యం తనకి కల్గించమని ప్రాధేయపడ్డాడు !

అతని ఆనందాన్ని కాదనలేకపోయేను !

నాకు సన్మానం అనుకొన్నదానికంటే ఘనంగానే జరిగింది !

ఎందరో రచయితలు, కవులు నన్ను ఆశీర్వదించేరు !

సెంకట్ అవార్డుల పోటీలో బహుమతి పొందిన కార్టూన్ ! —అన్నాజీ





## అద్దు

ఓ విడాకుల కేసు కోర్టుకి వచ్చింది

"విడాకులు కోరడానికి కారణం?" అడిగారు జడ్జిగారు

"మరే .... నా భర్త గత పదేళ్ళుగా నాతో మాట్లాడంలేదు" అంది ఆమె.

"నిజమే.... ఆమె మాట్లాడుతుండగా మధ్యలో అడ్డు పడడం నాకు అలవాటులేదు" చెప్పాడా భర్త.

-ఈశ్వరి (హైద్రాబాద్)

నా పదలాలిత్యాన్ని, భావసౌకుమార్యాన్ని పొగిడేరు!

వాళ్ళుకప్పిన శాలువా నా బాధ్యతల్ని గుర్తు చేసింది!

సవినయంగా వాళ్ళకి కృతజ్ఞతలు తెలుపుకున్నాను

పార్టీ అయిపోయింది! ఆహూతులు వెళ్ళిపోతున్నారు.

ఆడిటోరియం ఖాళీ అయిపోయింది!

"మేడమ్! మీకోసం కారురెడీగా వుంది. హోటల్‌కి బయల్దేరుతారా?" ఆర్గనైజర్ అడుగుతున్నాడు

నేను మెల్లిగా అడిగేను "కుమార్ అని.... నాతో పాటూ వచ్చేరే? ఆయనకోసం చూస్తున్నాను"

"ఓహో! ఆయనా! వారికి తలనొప్పిగా వుందని గంటక్రితమే హోటల్‌కి వెళ్ళిపోయేరు"

"అయ్యోపాపం! నా సన్మానం చూడాలని ఎంతో సరదాగావచ్చేరు! ఎలా వుందో?" గబగబా కారెక్కేసేను.

కారు హోటల్ ముందాగింది.

గబగబా లిఫ్ట్‌లో నా రూమ్ చేరుకున్నాను.

బజ్జర్‌మీద చేయిపెట్టబోయిన నాకు ఏదో సందేహం!

లోపల ఆడగొంతు!

తలుపుతీసి నేనుచూసిన అనుకోని దృశ్యం!

కుమార్—మరో యువతితో వళ్ళు తెలియకుండా పడుకుని కబుర్లు చెబుతున్నాడు.

ఆ మైమరపులో బోల్టువేసుకోవడంకూడ మరచిపోయేరా?

"దాని మొహం! ఏదో కాగితాలు నింపుతుంది! ప్రస్తుతం మార్కెట్టులో దాని కవిత్వానికి డిమాండ్ వుందిలే! ప్రేమా-కాకరకాయ అంటేకాని పడదది! ఎంతయినా పబ్లిషర్‌ని కదా! కాస్త పైసలు చేసుకుందామని.... అంతా బిజినెస్ డలింగ్!"

ఆ అమ్మాయి పకపకా నవ్వుతోంది!

"అసలు నేనొచ్చింది నీకోసమే డియర్! దాని బోడి సన్మానం ఏం చూస్తాం! ఇలా అయితే ఛార్జీలు కలిసొస్తాయి!" కుమార్ ఆమెని గట్టిగా ముద్దుపెట్టుకుంటూ తలుపు దగ్గర నిలబడ్డ నన్నుచూసి వులిక్కిపడ్డాడు.

నేను నవ్వేను!

కుమార్ నా నవ్వుచూసి అదిరిపడ్డట్లు లేచి నిలబడ్డాడు!

"ఎందుకలా అదిరిపడతావు? నేను... అరచిగోలచేస్తాననా? లేదు కుమార్! నేనెప్పుడూ అంత దిగజారి ప్రవర్తించను! నేను మనిషిని! పైగా హృదయమున్న మనిషిని! ప్రేమకోసం చెటూచేమల్లో వెదుక్కునే వెర్రిదాన్ని!

"నన్ను నా దారిన బ్రతుకనివ్వకుండా మరో లోకంలోకి లాక్కొచ్చేవు! నీ చుట్టూ నా హృదయాన్ని తిప్పుకొన్నావ్! నేను నిన్ను ఎందుకు ప్రేమించేనో తెలుసా? నీ డబ్బుకోసం కాదు. ఇక నీ రూపంగురించి నేను ఎన్నడూ ఆలోచించలేదు! నీలో వున్న అందమైన మనసునే ఆరాధించేను! అక్కడే నేను పొరబడ్డాను! నీలోవున్నది నిజానికిఅందమైనమనసుకానేకాదు ఓ వికారమైన, వికృతమైన మచ్చల మనసు! అందుకే బాధపడుతున్నాను. నేను డబ్బు మనిషినని నువ్వు ముందే చెప్పుంటే నేనంత బాధపడేదాన్నికాదు! కాని నువ్వు నీ మాటలతో నటనతో ప్రేమ, స్నేహం అనే తియ్యని పదాల్ని అడ్డం పెట్టుకున్నావు. ఏ ప్రేమయితే నావూపిరోదాన్నేదగాచేసేవు! మనుష్యుల్ని బాగా పడగొట్టగలనని, వంచించగలనని నీ తెలివితేటలకి నువ్వే మురిసిపోకు! వంద శవాల్ని తిన్న రాబందుకూడా ఒక గాలివానకి ఛస్తుంది! ఆరోజు నిన్నేదేవుడూ కాపాడలేడు!"

కుమార్ దోషిలా నిలబడ్డాడు.

మళ్ళీ నవ్వేను నేను కన్నీళ్ళతో!

అతను నిజంగా మనిషి జన్మ యెత్తుంటే నా నవ్వులో బడబాగ్నిని, నా కన్నీళ్ళతో ఆర్పుకుంటున్నానని అర్థం చేసుకుంటాడు!

* * *

కుమార్ చేసిన గాయం మాన్పుకోవటానికి అనేకరోజులు పట్టింది!

నా కలం మూగబోయింది!

కొన్నేళ్ళు అజ్ఞాతం!

ఇప్పుడు మేమున్నది పల్లెటూరు కాదు! పల్లెకు పట్నానికి చెడ్డరేవడిలా ఇష్టమొచ్చినట్లు పెరిగిన ఓ టౌను

చల్లటి గాలినిచ్చే చెట్లు నరికేసి కొంపలు కట్టేశారు.

సూర్యోదయాలుకాని, చంద్రకాంతులు కాని కనిపించని ఇరుకు యిళ్ళు!


కోయిల కూజితాలుకాని, పావురాల పాటలకు కాని నోచుకోని స్మశానంలాంటి వూరు!

వ్రాయాలని లేదు.

అక్కయ్య పెళ్ళయింది.

నాన్నగారు వున్నదంతా వూడ్చి యిచ్చి ఘనంగా చేసేననిపించేరు!

వెంకట్ అవార్డుల పోటీలో బహుమతి పొందిన కారూన్! —యింద్రకంటి



మొదటి పెళ్ళికదా!

నా పెళ్ళి సంప్రదింపులు జరుగుతున్నాయి! పెళ్ళికొడుకికి ఉద్యోగంలేదట! కాని బి.ఏ. పాసయ్యేడట! పల్లెటూర్లో వ్యవసాయం చూసుకుంటాడట!

అక్కయ్యని ఆఫీసర్‌కిస్తేకాని వీలులేదని గోలచేసిన అమ్మ నా దగ్గర ఉదాసీనత చూపిస్తోంది!

"కవిత్వం. కాకరకాయంటూ ఆ కుమార్ గాణ్ణి వెంటేసుకు తిరిగిందే! దీనికింక అంతకంటే మంచి సంబంధం వస్తుందా?"

నేనప్పుడు అమ్మవంక చూసిన చూపు— ఆ తల్లి హృదయం అర్థం చేసుకోగలిగితే ఆవిడ సిగ్గుతో చచ్చిపోయి వుండేది!

అవును! ఆవిడ నన్ను పోతపాలతో పెంచిందట! ఈ మధ్యనే ఎక్కడో చదివేను! తల్లి పాలతో పెరగని పిల్లలమీద తల్లికంత ప్రేమ వుండదని!

నా పెళ్ళి జరిగిపోయింది.

పెళ్ళికొడుకు ఫర్వాలేదు! నవ్వు మొహం!

మా అత్తవారి వూరు బయల్దేరేను!

రైలు దిగి రెండు మైళ్ళు బండిలో వెళ్ళాలట! చుట్టూ పచ్చటి పొలాలు. పక్కనే కాలువ! అందులో తెరచాపలు దించి వాలులో పరిగెడుతున్న నావలు. నీలాకాశంలో కొంగల బారూ 'తోటి మనుష్యులకన్నా మేమే నయం' అంటూ గొడుగుల్లా వంగి నీడనిస్తున్న చెట్లు- ఎంత బాగుంది!

ఇంకా ఇండియాలో ఇలాంటి పల్లెటూళ్ళు వున్నాయా!

ఇన్నాళ్ళుగా, ఇన్నేళ్ళుగా రాయిలా మారి జడత్వాన్ని నింపుకున్న హృదయం కొత్తకొత్త చైతన్యాన్ని నింపుకుంటోంది!

"టౌనులో బ్రతికినదానివి. పల్లెటూళ్ళో వుండగలవా?"

'నరకం నీ పుట్టిల్లు. స్వర్గసుఖాలుహరించుకోగలవా!' అనడిగినట్లనిపించింది ఆయన ప్రశ్న!

కళ్ళతోనే నవ్వి నా ఆనందాన్ని తెలియబరిచేను!

"ఆ దూరంగా కన్పిస్తున్నదంతా మన పొలమే!" పొలం గట్టుమీద డిసిప్లిన్డ్‌గా నిలబడ్డ హైబ్రీడ్ కొబ్బరి మొక్కల్ని చూపిస్తూ అన్నారాయన!

• • •

మావారి గదిచూసి ఆశ్చర్యపోయేను!

ఆయన పల్లెటూరి బైతయి వుంటాడని వూహించినందుకు సిగుపడ్డాను! ఆయన గదిలో లైబ్రరీ చూసేక ఆయనలోని సంస్కారానికి అర్థం తెలిసింది!

"చూడు ప్రతిమా! నువ్వేదో కవితలు రాస్తావని పెళ్ళికిముందే నాకెవరో చెప్పేరు! వెంటనే నీ కవితా సంపుటాలన్నీ కొని చదివేను! ఎంత బాగా రాసేవో తెలుసా! ప్రకృతిని నీ అంత రసదృష్టితో చూసేవాళ్ళు చాలా అరుదు! నీ పదాలు నీ హృదయాన్ని చాటి చెప్పేయి!"

"థాంక్స్!" అన్నాను.

జీవితం హాయిగా సాగిపోతున్నది.

—ఐ. శోభారాణి



పావు

పూటుగా తాగి బార్‌లోంచి బయట కొచ్చాడు అప్పారావు.

"టైమెంతయిందయా!?" అడిగాడు దారినపోయే వాడ్ని.

"పావు తక్కువ పన్నెండు" చెప్పాడతను.

"అయితే ఇంకో పావు పడితేనేగాని పన్నెండు కాదన్న మాట!" అనుకుంటూ మళ్ళీ బార్‌లోకి వెళ్ళిపోయాడు అప్పారావు

—పి. గోపాలకృష్ణ (వరంగల్)

కాని....కాని....నాలో ఏదో భయం! ఆందోళన! తప్పుచేసేనన్న భావన!

కుమార్ సంగతి ఈయనకి చెప్పాలా? చెప్పకపోతే.....ఎప్పుడయినా..... ఆయనకి తెలిస్తే....? చెప్పి చక్కని కాపురంలో నిప్పులు పోసుకోవాలా? కాని నాలోని నిజాయితీ చెప్పి తీరమని పట్టుబట్టింది.

అంతా విని ఆయన నవ్వేరు.

"నాకు తెలుసు!!"

ఆయన జవాబు విని అదిరిపడ్డాను. "ఎలా?"


"నీ కవితలే నాకు తెలియబరిచేయి! మొదట్లో నీవు ప్రకృతిమీదే రాసేవు! తర్వాత ప్రేమగురించి రాసేవు! ఆ తర్వాత ప్రేమలోని దగాగురించి రాసేవు! ఆ తర్వాత పూర్తిగా రాయటం మానేసేవు! అందుకే గ్రహించగల్గేను!"

నేను ఆశ్చర్యంగా చూస్తుంటే ఆయన నా భుజం తట్టి "ఇది నాకు చెప్పాల్సిన అవసరంలేదు. నీ జీవితం నీది అయినరోజుల్లో నువ్వెవర్నయినా ప్రేమించి దగాపడితే అది నాకు చెప్పుకోవాల్సిన తప్పుకాదు! ప్రేమించినట్లు నటించి మోసం చెయ్యడం తప్పుకాని- ఓ మనిషిని ప్రేమించి మోసపోవటం ఎలా తప్పవుతుంది? జీవితం అనుభవాల పాఠశాల! చేదుగతాన్ని మరచి మళ్ళీ చక్కని కవితలు రాయి" అన్నారు.

ఆయనకెలా కృతజ్ఞతలు చెప్పుకోను

ఏ ప్రేమకోసం నా వూహ తెలిసిననాటి నుండి అరులు చాచి ఆక్రోశించేనో అది

మహాసత



నన్ను వూపిరందకుండా ముంచేస్తుంటే ఉక్కిరి బిక్కిరయిపోతున్నాను.

* * *

జీవితంలో మూడవ భాగానికి చేరిన నాకు యిప్పటికి కూడ ఎన్నెన్నో వింత ఆలోచనలు!

వయసు పెరిగి, తల నెరసిన నేను—యిప్పటికీ పసిపిల్లలానే ఆలోచిస్తాను!

బయట వాలు కుర్చీలో కూర్చుని ఎన్నో వసంతాల్ని గమనించిన నేను—యిప్పటికీ ప్రతి ఆకు కదలికా—ఎంతో ఆసక్తిగా చూస్తుంటాను.

నా జీవితంలో ప్రేమే వెన్నెలగా కురిసింది. అనురాగం ఆమనిగా విరిసింది.

అయినా.... అయినా ఏదో తీరని బాధ!

ఎందుకని?

ఇంత ఆనందంగా వున్నా బాధపడకుండా వుండలేను!

ఎందుకు నా ఆలోచనలలో కుమార్ తొంగి చూస్తాడు?

ఆ విశ్వాస ఘాతకుణ్ణి-నయ వంచకుణ్ణి ఎందుకింకా తలచుకోవటం!

తొలి వయసులో తొలకరి జల్లులాంటి ప్రేమ నా హృదయంపై కురిపించినందుకా?

నా మనసు ఒప్పుకోదు!

ఆయనకి నా భావాలు చెబితే నవ్వుతారు!

"అవును! ఆ బాధే నీ హృదయంలో ఓ మూల నిక్షిప్తమై వుండకపోతే నువ్వింత మంచి కవిత్వం అందించి వుండేదానివి కావు! మనిషి పూర్తిగా సుఖంలో పడిపోతే ఏ పనీ చెయ్యలేడు! చిన్నతనం నుండీ నువ్వాశించిన ప్రేమ దొరకకే.... ఆ తపనతో. ఆ బాధతో నువ్వు ఒంటరిగా కూర్చుని ప్రకృతిని అవలోకించి వాటి అందాల్ని కాగితాలపై పొందు పరచటం నేర్చుకున్నావు. గొప్ప కవయిత్రిగా పేరు తెచ్చుకున్నావు! పళ్ళున్న చెట్టునే రాళ్ళు పెట్టి కొడ్తారు! ప్రేమించే హృదయాన్నే నమ్మించి గాయం చేస్తారు. ఒక విధంగా నువ్వు మీ అమ్మగారికి, అక్కచెల్లెళ్ళకీ, చివరికి కుమార్‌కికూడా కృతజ్ఞతలు చెప్పుకోవాలి! వాళ్ళే నీ కవితా హృదయానికి నిజమైన చైతన్యం కల్గించింది!"


ఆయన మాటలకి ఆశ్చర్యంగా, ఆనందంగా చూడటమే నా వంతయింది.

## జన్మదిన సంచిక ప్రత్యేక ఆకర్షణ!

# కర్పగవల్లి

(కార్టూన్ సీరియల్)

ఎల్యూ నారాయణ్రావ్




# కర్పగవల్లి

బొమ్మల కథ

తంజావూరులో బృహదీశ్వరాలయ నిర్మాణం జరుగుతున్నప్పుడు, మూల విరాట్టు పీఠానికి కొన్ని వెలలేని మాణిక్యాలు, వైఢూర్యాలు, వజ్రాలూ కావలసి వచ్చింది. వాటిని గ్రీకు దేశం నుండి ప్రత్యేకమైన ఓడలో తెప్పించడానికి ఏర్పాటు చేశాడు రాజరాజచోళుడు. ఆ ఓడ పేరే కర్పగవల్లి! ఈ కర్పగవల్లి వెనుక ఓ పెద్ద రహస్యం దాగివుంది.

**ఈ రహస్యానికి—నేపాళం, భూపాళం, బ్రహ్మం, వీరకేసరి—వీళ్ళకి ఉన్న సంబంధం ఏమిటో జయదేవ్, ఎల్యూనారాయణ్రావుల బొమ్మల కథ చదివితే తెలుస్తుంది!!**